లోకం పోకడ

మొయినాబాద్ @ 11 డిగ్రీలు

- **రాష్ట్రంలో మూడురోజుల పాటు చలి తీవ్రత**

హైదరాబాద్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో రాత్రివేళ చలి గజ గజ వణికిస్తున్నది. జనవరి రాకముందే చలి తీవ్రత పెరిగింది. శుక్రవారం తెల్లవారు జామున రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో అత్యంత కనిష్ఠంగా 11.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో మూడు రోజులు చలి తీవ్రత ఇదేవిధంగా కొనసాగనున్నదని వాతావారణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో రెండు ఉపరితల ఆవర్తనాలు ఏర్పడ్డాయి. వీటిలో ఒకటి బంగాళాఖాతంలో నైరుతి దిక్కున తమిళనాడుకు దగ్గరలో ఉన్నది. ఇది భూమికి 1.5 కి.మీ నుంచి 3.1 కి.మీ వరకు ఉన్నది. రెండోది తమిళనాడుకు దక్షిణంగా, సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తున ఏర్పడింది. తెలుగు రాష్ట్రాలకు ఎలాంటి వర్షసూచన లేదని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలో గాలుల వేగం గంటకు 4 నుంచి 12 కిలోమీటర్లుగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది.

చలికాలం

	గరిష్ఠం	కనిష్ఠం
ఆదిలాబాద్	36.9°c	13.5°c
రంగారెడ్డి	36.5°c	11.2°c
నల్లగొండ	36.1°c	20.4°c
మహబూబ్‌నగర్	34.0°c	16.0°c
ఖమ్మం	33.0°c	22.0°c
మెదక్	32.9°c	13.0°c
నిజామాబాద్	32.5 °c	18.5°c
వరంగల్	32.0°c	18.0°c
కరీంనగర్	32.0°c	18.0°c
హైదరాబాద్	31.7°c	17.7°c

నిపుణ
విద్య, ఉద్యోగ సమాచారం

స్పెషలిస్ట్ పోస్టులు

చిత్తరంజన్ నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 31
- పోస్టులు: గ్రేడ్-1, 2 స్పెషలిస్ట్, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్, అడ్మినిస్ట్రేటివ్ మెడికల్ ఆఫీసర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 23
- వెబ్‌సైట్: www.cnci.ac.in

రైల్‌టెల్‌లో...

రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 81
- పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్
- విభాగాలు: టెక్నికల్, మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్‌ఆర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 11
- వెబ్‌సైట్: https://www.railtelindia.com

ఆర్మీలో టెక్నికల్ ఎంట్రీ

ఇండియన్ ఆర్మీలో 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీం కోర్సు శిక్షణలో ప్రవేశాల ప్రకటన విడుదలైంది.

- టెక్నికల్ ఎంట్రీ స్కీం 51వ కోర్సు– జూలై 2024
- మొత్తం ఖాళీలు: 90
- అర్హతలు: కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్ (ఎంపీసీ) ఉత్తీర్ణత. జేఈఈ మెయిన్ –2023లో ఉత్తీర్ణులై ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 12
- వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- జనరల్ సైన్స్, బయాలజీ, జీఎస్ మెటీరియల్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి కామారెడ్డిలో సీఎం కేసీఆర్ అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న కామారెడ్డి జిల్లాకు చెందిన రెడ్డి ఐక్యవేదిక నాయకులు. చిత్రంలో వేదిక అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి, రెడ్డి ట్రస్టు చైర్మన్ నాగర్తి చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, నాయకులు గంగారెడ్డి, రమేశ్‌రెడ్డి, రాంరెడ్డి, మల్లారెడ్డి, భీంరెడ్డి, నర్సారెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, ఏలేటి రాంరెడ్డి, వెల్మ మల్లారెడ్డి, నవీన్‌రెడ్డి, నర్సారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లింగారెడ్డి తదితరులు

అగ్రవర్ణ పేదలకు గురుకులాలు భేష్

- **కామారెడ్డి రెడ్డి ఐక్యవేదిక నాయకుల హర్షం**
- **హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితతో సమావేశం**
- **కామారెడ్డిలో కేసీఆర్ అభ్యర్థిత్వానికి మద్దతు**
- **అన్నివర్గాల సంక్షేమానికి కేసీఆర్ కృషి: ఎమ్మెల్సీ కవిత**

హైదరాబాద్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ): అగ్రవర్ణ పేదలకు గురుకులాల ఏర్పాటు నిర్ణయం భేష్ అని కామారెడ్డికి చెందిన రెడ్డి ఐక్యవేదిక నాయకులు హర్షం వ్యక్తంచేశారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున అగ్రవర్ణ పేదల కోసం గురుకుల పాఠశాలు ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చడం చాలా మంచి నిర్ణయమని పేర్కొన్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లాకు చెందిన రెడ్డి ఐక్యవేదిక నాయకులు హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో సమావేశమయ్యారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్ అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం తోడ్పడుతామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో అగ్రవర్ణ పేదల పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. అగ్రవర్ణ పేదల పిల్లల చదువు గురించి ఆలోచించి తొలి అడుగు వేసిననేత సీఎం కేసీఆరేనని ప్రశంసించారు. రైతుబీమాతో ఎన్నో పేద కుటుంబాలను ఆదుకుంటున్నారని, అన్ని వర్గాలు బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ఆమోదిస్తున్నాయని తెలిపారు.

కేసీఆర్ గెలుపు అభివృద్ధికి మలుపు: కవిత

బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ గెలుపు అభివృద్ధికి మలుపు అని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కామారెడ్డి నుంచి సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్నారని ప్రకటించగానే ప్రజలు, కార్యకర్తల్లో ఉత్సాహం వచ్చిందని, కేసీఆర్ రాకతో తమ ప్రాంతం అభివృద్ధిలో మరింత దూసుకెళ్తుందని ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నట్టు చెప్పారు. కేసీఆర్ గెలుపు కామారెడ్డికి శక్తినిస్తుందని, ఆ ప్రాంతం ఊహించలేనంత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కామారెడ్డి ప్రాంతం రూపురేఖలు మారుతాయని, కామారెడ్డి జిల్లానే కాకుండా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతోపాటు పొరుగు జిల్లాలు శాశ్వతంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పరిశ్రమలు, సంస్థలు వస్తాయని, ఉపాధి అవకాశాలకు ఢోకా ఉండబోదని తెలిపారు. సాగునీటి వనరులు పెరిగి రైతులెంతో లాభపడుతారని చెప్పారు. సీఎం కేసీఆర్ కామారెడ్డిలో పోటీ చేసి గెలవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని రెడ్డి ఐక్యవేదిక నాయకులను కోరారు. సీఎం కేసీఆర్ దూరదృష్టి వల్ల అన్ని వర్గాలకు మేలు కలిగిందని పేర్కొన్నారు. అగ్రవర్ణాలతో సహా అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. కామారెడ్డిలో భారీ మెజార్టీతో సీఎం కేసీఆర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కామారెడ్డిలోని రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి ట్రస్టుకు రెండెకరాలకు బదులు ఐదెకరాలు కేటాయిస్తామని ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని రెడ్డి ఐక్యవేదిక నాయకులు ప్రస్తావించారు. భూ విస్తీర్ణాన్ని పెంచినందుకు సీఎం కేసీఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. భూకేటాయింపు త్వరితగతిన జరిగేలా తాను చొరవ తీసుకుంటానని కవిత సానుకూలంగా స్పందించారు. కవితను కలిసినవారిలో రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి, కామారెడ్డి రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి ట్రస్టు చైర్మన్ నాగర్తి చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ నల్లవెల్లి కరుణాకర్‌రెడ్డి, నాయకులు గంగారెడ్డి, రమేశ్‌రెడ్డి, రాంరెడ్డి, మల్లారెడ్డి, భీం రెడ్డి, నర్సారెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, ఏలేటి రాంరెడ్డి వెల్మ మల్లారెడ్డి, నవీన్‌రెడ్డి, నర్సారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

జైలులో నా ప్రాణాలకు ముప్పు

- **నన్ను చంపేందుకు వామపక్ష తీవ్రవాది కుట్ర**
- **ఏసీబీ కోర్టు జడ్జికి చంద్రబాబు లేఖ**

దరాబాద్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ): స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తన ప్రాణాలకు ముప్పు ఉన్నదని ఆరోపిస్తూ ఏసీబీ కోర్టు జడ్జికి లేఖ రాశారు. ఈ నెల 25న రాసిన లేఖలో జైలులో భద్రతా లోపాలను వివరించారు. సెప్టెంబర్ 11న తనను జైలుకు తీసుకొచ్చిన సమయంలో కొందరు ఫొటోలు, వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారని తెలిపారు. తద్వారా తన ప్రతిష్ఠను మంటగలిపారని, తన భద్రతకు ముప్పు తెచ్చారని పేర్కొన్నారు. అలాగే తనను హతమార్చేందుకు ఓ వామపక్ష తీవ్రవాద సంస్థ కుట్ర పన్నిందని, ఇందుకోసం భారీగా డబ్బు కూడా చేతులు మారిందని, ఈ మేరకు జైలు సూపరింటెండెంట్‌కు ఓ లేఖ కూడా అందిందని తనకు తెలిసిందని వెల్లడించారు. దీనిపై పోలీసులు, అధికారులు ఇప్పటివరకూ స్పందించలేదని, ఎలాంటి విచారణా జరపలేదని తెలిపారు. ఎన్టీపీఎస్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఓ వ్యక్తి పెన్ కెమెరాతో జైల్లో సంచరిస్తూ తోటి ఖైదీల ఫొటోలు తీస్తున్నట్టు తనకు తెలిసిందని పేర్కొన్నారు. జైలుపై ఓ డ్రోన్ కెమెరా సంచరిస్తూ తమ ఫొటోలు, వీడియోలు తీస్తున్నదని, అయినా జైలు అధికారులు, పోలీసులు దాన్ని అడ్డుకోవడం లేదని ఆరోపించారు. జైల్లోకి గంజాయి ప్యాకెట్లు వస్తున్నాయని తెలిపారు. మొత్తం 2200 మంది ఖైదీలలో 750 మంది తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఉన్నారని, ఈ పరిస్థితులు తన భద్రతకు ముప్పుగా ఉన్నాయని తెలిపారు. తనను కలిసి వెళ్తున్న కుటుంబ సభ్యుల్ని కూడా డ్రోన్ కెమెరా షూట్ చేసిందని, దీనిని బట్టి తన కుటుంబానికి కూడా ముప్పు ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికార పార్టీ ప్రోద్బలంతో దాడులు జరుగుతున్నాయని, ఈ పరిణామాలతో జైలులో తనకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలని కోరారు.

నాట్ బిఫోర్ మీ

చంద్రబాబు హైకోర్టులో దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ నుంచి న్యాయమూర్తి వైదొలిగారు. ఈ పిటిషన్ వెకేషన్ బెంచ్ ముందుకు విచారణకు రాగా.. 'నాట్ బిఫోర్ మీ' అంటూ న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప తప్పుకొన్నారు. ఏ బెంచ్ విచారించాలనే అంశంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్ణయం తీసుకోనున్నారు. ఈ కేసులో ఏసీబీ కోర్టు బెయిల్ నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు.

'రికవరీ ఉత్తర్వుల అధికారం లోకాయుక్తకు లేదు'

హైదరాబాద్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ): ఒకరికి బదులు మరొకరికి చెల్లించిన పరిహారాన్ని రికవరీ చేయాల్సిందిగా రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీచేసే అధికారం లోకాయుక్తకు లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. తోటపల్లి రిజర్వాయర్ భూసేకరణకు చెల్లించిన పరిహారాన్ని లోకాయుక్త ఉత్తర్వుల మేరకు డిపాజిట్ చేయాలని హుస్నాబాద్ ఆర్డీవో నోటీసు జారీచేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎస్‌వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం ఇటీవల స్పష్టం చేసింది. చట్టపరమైన విధానం మేరకు బాధితుడు దరఖాస్తు చేసుకోవచ్చని విచారణను ముగిస్తున్నట్టు ప్రకటించింది.

హైదరాబాద్‌లోని టీఎస్ఐనీసీనీని సందర్శించిన 25 దేశాల ప్రతినిధులు, రాష్ట్ర అధికారులు

ఇండియన్ ఐకాన్ సీసీసీ

- **25 దేశాల ప్రతినిధుల ప్రశంస**
- **కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన 37 మంది బృందం**

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణ, విపత్తు నియంత్రణ కోసం బంజారాహిల్స్‌లో నిర్మించిన అత్యంత అధునాతనమైన తెలంగాణ స్టేట్ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్(టీఎస్ఐనీసీనీ) భారత దేశానికే ఒక ఐకాన్ (తలమానికం) అని పలువురు విదేశీయులు ప్రశంసించారు. అడిట్ అఫ్ ఈ-గవర్నెన్స్ అంతర్జాతీయ శిక్షణలో భాగంగా శుక్రవారం 25 దేశాలకు చెందిన 37 మంది ప్రతినిధులు టీఎస్ఐనీసీనీని సందర్శించారు. సేవలందించేందుకు తీసుకుంటున్న సత్వర చర్యలు అద్భుతమని వారు ప్రశంసించారు. ముందుగా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ భవన నిర్మాణం, ఇంజినీరింగ్ ప్రత్యేకతలు, టెక్నాలజీ ప్యూజన్ సెంటర్, క్రైసిస్ మేనేజ్‌మెంట్, సీసీటీవీలు, అనలిటిక్స్ విభాగాల గురించి విదేశీ బృందం తెలుసుకుంది. అనంతరం ఎస్పీ పుష్ప తెలంగాణ పోలీసు లు ఉపయోగిస్తున్న వివిధ ఐటీ అప్లికేషన్లు, ప్రజలకు సేవలు అందించేందుకు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి వివరించారు. ఆయా అంశాలపై వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్పీ పుష్ప వివరించారు. భవనంలోని మ్యూజియం, హెలిప్యాడ్, అడిటోరియం తదితర విభాగాలను సైతం ప్రతినిధుల బృందం సందర్శించింది.

ట్రైనీ ఐపీఎస్‌ల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కేంద్రం హోంమంత్రి అమిత్‌షా

అంతర్గత రక్షణలో పోలీస్ వ్యవస్థే కీలకం

- **దేశభద్రతకు ఐపీఎస్‌లు పునరంకితమవ్వాలి: అమిత్ షా**

హైదరాబాద్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ): దేశ అంతర్గత రక్షణలో పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెప్పారు. హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో శుక్రవారం 75వ బ్యాచ్ ఐపీఎస్‌ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం సందడిగా జరిగింది. కేంద్ర హోంమంత్రి ముందుగా ట్రైనీ ఐపీఎస్‌ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ భద్రతకు ఐపీఎస్ అధికారులు పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. ఇండోర్, అవుట్‌డోర్ విభాగాల్లో ప్రతిభ చూపిన ట్రైనీ ఐపీఎస్‌లకు అమిత్‌షా బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం 5కే మారథాన్‌ను ప్రారంభించారు.